క్లుప్తంగా

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

కొవ్వూరు: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణం ఐదో వార్డులోని వరద గోపాలస్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 6.45 గంటల నుంచి స్వామివారి ఉత్తర ద్వార(వైకుంఠ) దర్శనం భక్తులకు కల్పించనున్నట్లు ఆలయ ఈవో ఎం.బాలకృష్ణ తెలిపారు. బసివిరెడ్డి పేటలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలోను, గోష్పాద క్షేత్రంలోని సుందరగోవిందుడి ఆలయంలోను కూడా ఏర్పాట్లు చేశారు. శ్రీనివాస పురం, వేగివాడి చావిడి గ్రామాల్లోని ఆలయాల్లో భక్తుల కోసం ప్రత్యే ఏర్పాట్లు చేశారు.

కోటసత్తెమ్మకు ప్రత్యేక పూజలు

నిడదవోలు రూరల్: తిమ్మరాజుపాలెంలో ఉన్న కోటసత్తెమ్మ అమ్మవారి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈఓ బళ్ల నీలకంఠం(శివ) తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు అప్పారావు శర్మ పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. దర్శనాలు, ప్రసాదం, పూజా టిక్కెట్లు, ఫొటోలు అమ్మకం ద్వారా రూ.95,734 ఆదాయం వచ్చినట్లు ఈఓ చెప్పారు. ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా జాతర

ఉండ్రాజవరం: తాడిపర్రు గ్రామ దేవత గోగులమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో భాగంగా ఆదివారం పరగంగ జాతర వైభవంగా నిర్వహించారు. అమ్మవార్ల గ్రామోత్సవం సందిగా జరిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు. జాతర కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జనసేవక్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



వెంకటలక్ష్మికి నగదు అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఉండ్రాజవరం: కె.సావరం గ్రామానికి చెందిన కోమంచి శ్రీనివాసు రెండు కిడ్నీలు దెబ్బతినడంతో ఇటీవల మృతి చెందారు. నిస్సహాయత స్థితిలో ఉన్న ఆయన భార్య వెంకటలక్ష్మి జనసేవక్ ఫౌండేషన్ సహాయం కోరారు. స్పందించి వారు ఆమెకు ధైర్యం చెప్పి రూ.10వేలు నగదు, 25 కేజీల బియ్యం ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వర్రే రమేష్ (బాబి), నార్ని దుర్గారావు, మీసాల సురేష్, డాక్టర్ ముత్యాల ముత్తయ్య, యిర్రి విజయ్, నాగిరెడ్డి నాని పాల్గొన్నారు.

వైభవంగా సుదర్శన నరసింహ హోమం

దేవరపల్లి: స్థానిక శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం సుదర్శన నరసింహ హోమం జరిగింది. ఉదయం స్వామి, అమ్మవార్లకు పూజలు చేసి అనంతరం హోమం నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారి ఆలయం వద్ద ఉత్తర ద్వారదర్శనం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభమవుతుందన్నారు.

వలంటీర్ వితరణ



గోపాలపురంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేస్తున్న వలంటీర్ ప్రసాద్‌రెడ్డి

గోపాలపురం: సచివాలయ పారిశుధ్య కార్మికులకు గోపాలపురం వలంటీర్ మానవతా మండల ఉపాధ్యక్షుడు ముప్పన కృపావరప్రసాద్ రెడ్డి తన తల్లిదండ్రులు చిన యేసురెడ్డి, బుజ్జి జానికమ్మల జ్ఞాపకార్థం దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా ఏటా కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రసాదరెడ్డిని మండల మానవతా అధ్యక్షుడు బూరెడ్డి శ్రీనివాస్, మండల వైఎస్సార్ సీపీ నాయకులు పోతుల అప్పిరెడ్డి, సొసైటీ చైర్మన్ కూసం రామమోహన్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ముల్లంగి శ్రీనివాసరెడ్డి పలువులు అభినందించారు.

క్రిస్మస్ వేడుకలు



దుస్తులు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు శ్రీనివాసరెడ్డి

గోపాలపురం: చిట్యాల ఏసయ్య మినిస్ట్రీస్ చర్చిలో ఆదివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు చర్చి ఫాస్టర్ టి.యేసురాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. గోపాలపురం గ్రామానికి చెందితన స్వర్గీయ యరకారెడ్డి సత్యనారాయణ కుమారుడు శ్రీనివాసరెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం వృద్ధులకు, మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బొనిగే వెంకట్రావు, ఉదయ్‌కుమార్, సంఘ విశ్వాసులు మండల ఫాస్టర్లు పాల్గొన్నారు.

కోటి ఆశలతో కొత్త ఏడాదికి స్వాగతం

- వాడవాడలా న్యూ ఇయర్ వేడుకలు
- ఎమ్మెల్యేలు, ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు
- యువత సంబరాలు



నిడదవోలులో ఎమ్మెల్యే శ్రీనివాసునాయుడుకి శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ తదితరులు

నిడదవోలు: నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వాడవాడలా వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. శనివారం అర్ధరాత్రి 12 గంటల నంచి ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించి, భారీ ఎత్తున బాణసంచా కాల్చి, కేక్‌లు కట్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల ఇళ్ల వద్ద సందడి నెలకొంది. నిడదవోలు, గోపాలపురం, కొవ్వూరు నియోజకవర్గాల్లో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటి ముందు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రకరకాల కలర్స్‌తో ముగ్గులు పెట్టారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చర్చిల్లో ప్రార్థనలు జరిగాయి. నిడదవోలు పట్టణంలోని శాంతినగర్‌లో వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే జి.శ్రీనివాస నాయుడు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పుష్పగుచ్ఛాలతో శ్రీనివాసనాయుడు, సుమలత దంపతులను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కొత్త ఆశలతో ముందుకుసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు, వీరమళ్ల సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ వెలగన పొలయ్య, మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు, ఎంపీడీవోలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కొవ్వూరు: పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ శనివారం అర్ధరాత్రి విజయవిహార్ సెంటర్‌లో పోలీసు అధికారులు, స్థానిక యువత సమక్షంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ, రూరల్ సీఐలు ఏఎల్ఎస్ రవికుమార్, వైవీ రమణ, ఎస్సైలు జి.సతీష్, బి.దుర్గాప్రసాద్, డి.భూషణం, కేవీ రమణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఆదివారం ఉదయం డీఎస్పీ కార్యాలయంలో డివిజన్ లెవెల్ పోలీసు అధికారులు, సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేశారు. ఆర్డీవో ఎస్.మల్లిబాబుని డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్న కుమారి ని, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణలను మున్సిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్, కౌన్సిలర్‌లు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ కాకర్ల నారాయుడుని పలువురు శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ బండి లక్ష్మీనారాయణమ్మను సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



కొవ్వూరులో డీఎస్పీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ



దేవరపల్లిలో క్యాంపు కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

దేవరపల్లి: దేవరపల్లిలో క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే తలారి వెంకట్రావు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా పార్టీ నాయకులు, అధికారులు, నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, కుటుంబ సభ్యుల మధ్య ఎమ్మెల్యే తలారి వెంకట్రావు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కానుకగా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, విద్యాసామగ్రిని తీసుకొచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కొవ్వూరు డీఎస్పీ వర్మ, పలువురు పోలీస్ అధికారులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, ఎంపీపీ కె.వి.కె. దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, నరహరిశెట్టి రాజేంద్రబాబు, మండల పార్టీ అధ్యక్షులు కూచిపూడి సతీష్, ముప్పిడి వెంకటేశ్వరరావు ఇళ్ల వద్ద నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ మార్గాని భరత్‌రామ్‌ను ఎమ్మెల్యే తలారి వెంకట్రావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం. రామకృష్ణ కేక్ కట్ చేశారు. సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ ఎ.శ్రీనివాసరావు, ఎస్సై శ్రీహరిరావు కేక్‌కట్ చేశారు.

పెరవలి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మండల ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్‌కు మండల పరిషత్ కార్యాలయంలో బొకేలు, పండ్లు అందించి కేక్ కట్ చేయించారు. అనంతరం ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులందరూ నిడదవోలు లోని పార్టీ కార్యాలయంలానికి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివెళ్లి ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడుకి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

ఉండ్రాజవరం: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉండ్రాజవరంలో అధికారులు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ఏపీ సీడ్స్ మాజీ డైరెక్టర్ బూరుగుపల్లి చిన్న కృష్ణమూర్తికు శుభాకాంక్షలు తెలిపారు. వేలివెన్నులో జెడ్పీటీసీ సభ్యులు నందిగం భాస్కరరామయ్యకు, పాలంగిలో ఎంపీపీ పాలాటి ఎల్లారేశ్వరికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. మోర్తలో వైఎస్సార్ సీపీ నాయకులు ఆలపాటి నరేంద్ర నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు మధ్య కేక్‌ను కట్ చేశారు. ఎంపీడీఓ ఎ.శ్రీనివాసుకు, జి.కనకరాజుకు, ఎస్సై కె.రామారావుకు వారి కార్యాలయాల్లో సిబ్బంది పుష్పగుచ్ఛాలు ఇచ్చి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

తాళ్లపూడి: తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజుకు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు బొకేలు, పండ్లు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్‌పోశిన శ్రీలేఖను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టి.రాధికకు శుభాకాంక్షలు తెలిపారు. గజ్జరంలో సర్పంచ్ గండి రాంబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఆయా గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు రాష్ట్ర హోం మంత్రి డా. తానేటి వనితను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

చాగల్లు: బ్రాహ్మణగూడెంలో పెంతుకోస్తు, బైబిల్ మిషన్, చాగల్లులో జీడీఎం, నెలటూరులో ఊనగట్ల క్రైస్తవ దేవాలయాల్లో విశ్వాసులు కొవ్వొత్తులతో కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. ఎంపీపీ మట్టా వీరాస్వామి, జెడ్పీటీసీ గారపాటి విజయదుర్గ కేక్ కట్ చేసి నూతన శుభాకాంక్షలు తెలిపారు.



రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



తాళ్లపూడిలో ఎంపీపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేస్తున్న సచివాలయ సిబ్బంది



ఎమ్మెల్యే శ్రీనివాసునాయుడుకి బొకే అందిస్తున్న ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు

ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం ప్రారంభం

దేవరపల్లి: నూతనంగా ఏర్పాటు చేసిన స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఈబీ) సర్కిల్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాల విభజన అనంతరం పలు ప్రభుత్వ కార్యాలయాను దేవరపల్లిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో పోలీస్ సర్కిల్, ఎస్ఈబీ సర్కిల్ కార్యాలయాలు, సాంఘిక సంక్షేమ శాఖ సహాయక అధికారి కార్యాలయాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇప్పటికే దేవరపల్లిలో పోలీస్ సర్కిల్ కార్యాలయం, సాంఘిక సంక్షేమ శాఖ సహాయక అధికారి కార్యాలయాలను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఎస్ఈబీ డీఎస్పీ ఎం.రాంబాబు మాట్లాడుతూ గోపాలపురం, నల్లజర్ల, దేవరపల్లి మండలాలు దేవరపల్లి సర్కిల్ పరిధిలో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడిమి వీరకుమారి, సీఐ వీటీవీవీ సత్యనారాయణ, ఎస్సై జి. బసంతి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్ఈబీ సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

నిడదవోలు: నియోజకవర్గంలోని నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లో సారా తయారీ, అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టడానికి నిడదవోలు కేంద్రంగా నిడదవోలు పట్టణంలో వీరభద్ర సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ)కార్యాలయాలన్ని ఆదివారం జిల్లా ఎస్ఈబీ అధికారి పి.సోమశేఖర్ ప్రారంభించారు. ఎన్టీఆర్ జిల్లా నుండి ఇక్కడకు బదిలీపై వచ్చిన ఎస్ఈబీ సీఐ కె.వీరబ్రహ్మం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఈఎస్ ఎం.రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంలో ఫ్యాన్లు, సీసీ కెమెరా ధ్వంసంపై ఫిర్యాదు

కొవ్వూరు: పట్టణం మెయిన్‌రోడ్డులోని మొక్కల చింతల రామాలయంలో ఉన్న ఫ్యాన్లు, సైన్‌బోర్డులు, సీసీ కెమెరాలను గుర్తు తెలియని దుండగులు శనివారం రాత్రి ధ్వంసం చేశారు. బీజేపీ నాయకులు, హిందూ చైతన్య వేదిక నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొద్దిసేపు పట్టణ పోలీసు స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. హిందూ మనోభావాలను దెబ్బతీసేలా ఆలయాల్లోని సామగ్రిని ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ, నాయకులు పిక్కి నాగేంద్ర, కొండపల్లి రత్నసాయి, జనసేన నాయకుడు గంర్రోతు పవన్, వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ కంఠమణి రమేష్, టీడీపీ నాయకులు వల్లభని శివరామకృష్ణ, హిందూ చైతన్య వేదిక నాయకులు గుడపాటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



పోలీసు స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న వివిధ సంఘాలు, పార్టీ నాయకులు

సమిశ్రగూడెం గడ్డర్ బ్రిడ్జి వద్ద తప్పిన ప్రమాదం

నిడదవోలు రూరల్: మండలంలోని సమిశ్రగూడెం గడ్డర్ బ్రిడ్జి వద్ద ఆదివారం పెను ప్రమాదం తప్పింది. స్థానికుల వివరాల ప్రకారం.. సమిశ్రగూడెం గడ్డర్ బ్రిడ్జి వద్ద భారీ వాహనాలను నియంత్రించేందుకు గతంలో ఇనుప గడ్డర్‌ను ఏర్పాటు చేశారు. అయితే ఇనుప గడ్డర్‌ను భారీ వాహనం ఢీకొట్టడంతో వెనుక ఉన్న కారుపై పడింది. ఆ సమయంలో కారులో ముగ్గురు ప్రయాణికులు ఉండగా వారికి ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. భారీ వాహనాల నియంత్రణకు బ్రిడ్జి వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



సమిశ్రగూడెం బ్రిడ్జి వద్ద కారుపై పడిన ఇనుప గడ్డర్

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లజర్ల: ఉపాధ్యాయులను కేవలం బోధనలకే పరిమితం చేయాలని యూటీఎఫ్ డిమాండ్ చేసింది. నల్లజర్ల-2 పాఠశాలలో ఆదివారం సాయంత్రం యూటీఎఫ్ నాయకులు 2023 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ మండలశాఖ ప్రధాన కార్యదర్శి ప్రత్తిపాటి మురళీధరరావు మాట్లాడుతూ యాప్‌ల పని భారం తగ్గించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు, పింఛనుదారులకు ఇవ్వాల్సిన పెండింగ్ డీఏలు చెల్లించాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సీపీఎస్ రద్దు చేయాలని, తదితర వాటిని తీర్చాలని డిమాండ్ చేశారు. గౌరవ అధ్యక్షుడు సీహెచ్ఎస్ మనోహరకుమార్, అధ్యక్షుడు బండి కిశోర్, కార్యదర్శులు పి.హేమంత్‌కుమార్, టి.నాగేశ్వరావు పాల్గొన్నారు.



నల్లజర్లలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

వేకువజాము నుంచే పింఛన్ల పంపిణీ

తాళ్లపూడి: ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు అన్నారు. పెంచిన రూ.2750 పింఛనను ఆదివారం తెల్లవారుజాము నుంచే వలంటీర్లు లబ్ధిదారులకు అందజేశారు. మలకపల్లి, పెద్దేవంలో కొత్తగా మంజూరైన, పెరిగిన పింఛన్లను ఎంపీపీ పోశిరాజు చేతుల మీదుగా అందజేశారు. 241 కొత్త పింఛన్లు మంజూరైనట్టు వారు తెలిపారు. మొదటి రోజు 90 శాతానికి పైగా పంపిణీ చేశారు.

కొత్తగా 403 పింఛన్ల మంజూరు

చాగల్లు: సామాజిక పింఛన్ల పంపిణీ ఆదివారం వేకువజాము నుంచే మొదలైంది. వలంటీర్లు లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛను అందజేశారు. సచివాలయ సిబ్బంది పర్యవేక్షించారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 8941 మంది పింఛనుదారులు ఉండగా ఈ నెల నుంచి 403 కొత్త పింఛనులు మంజూరు చేశారు. తొలిరోజు 70 శాతం పంపిణీ పూర్తయిందని ఎంపీడీవో బి.రామ్‌ప్రసాద్ తెలిపారు.

అవ్వా తాతల సంబరాలు

నిడదవోలు: పింఛన్లు పెంచడంతో అవ్వాతాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నిడదవోలు నియోజకవర్గంలో పట్టణంతో పాటు నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం మండలాల్లో ఆదివారం వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు వేగవంతంగా నిర్వహించారు. ప్రభుత్వం పింఛన్లు రూ.2,500 నుంచిరూ.2,750 పెంచడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణంలో గాంధీనగర్‌లో కౌన్సిలర్ పడాల శిరిష ఆధ్వర్యంలో అవ్వా తాతలు, దివ్యాంగులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కలగా రమణ, వలంటీర్లు పాల్గొన్నారు.

వృద్ధులకు పింఛను పంపిణీ

గోపాలపురం: మండలంలోని 18 పంచాయతీల పరిధిలో వృద్ధులకు వికలాంగులకు వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు ఆదివారం పింఛన్ల పంపిణీ చేశారు. సుమారు 55 శాతం మేరకు పంపిణీ చేసినట్టు ఎంపీడీఓ ఆర్ శ్రీదేవి తెలిపారు.



మలకపల్లిలో వలంటీర్లతో కలిసి పింఛను అందజేస్తున్న ఎంపీపీ పోశిరాజు



పట్టణంలోని గాంధీనగర్‌లో కేక్ కట్ చేస్తున్న వృద్ధులు, దివ్యాంగులు

రాజమహేంద్రవరం వెళ్లి..

నిడదవోలు రూరల్: సమిశ్రగూడెం గ్రామానికి చెందిన చప్పిడి రామచంద్రరావుకు పక్షవాతం రావడంతో ప్రస్తుతం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో వలంటీర్ షేక్ ఆలీ అబ్బాస్ తన పరిధిలో ఉన్న రామచంద్రరావుకు పింఛన్ రూ.5వేలు, ఆయన భార్య విజయలక్ష్మికి వృద్ధాప్య పింఛ జీ రూ.2,750 నగదును అందించాడు. దీంతో వలంటీర్ ఆలీ అబ్బాస్‌ను సర్పంచ్ దేశాబత్తుల జోతన్ల ప్రియాంక, వైఎస్సార్ సీపీ గ్రామ, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు అభినందించారు.

ఎమ్మెల్యే పరామర్శ



సర్పంచ్ ఆదిలక్ష్మి భర్తను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసునాయుడు

పెరవలి: కాకరపర్రు సర్పంచ్ గుబ్బల ఆదిలక్ష్మి మామగారు ఇటీవల మృతి చెందడంతో ఆదివారం ఆమెను నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాసునాయుడు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రాంపండు మాస్టారు, నామన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

చాగల్లు: బ్రాహ్మణగూడెం రైల్వేస్టేషన్ సమీపంలో రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు నిడదవోలు రైల్వే హెడ్ కానిస్టేబుల్ డి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి ఆయన తెలిపిన ప్రకారం స్టేషన్ సమీపంలో సుమారు 20 నుంచి 25 ఏళ్ల వయస్సు గల వ్యక్తి మృతదేహం ఉందని సమాచారం తమకు అందినట్టు ఆయన తెలిపారు. మృతుడు తీవ్రంగా గాయపడి మృతి చెందినట్టు తెలిపారు. ఆదివారం విజయవాడ నుండి రాజమండ్రి వైపు వేళ్లే రైలు నుంచి జారిపడి మృతి చెంది ఉండవచ్చునని భావిస్తున్నట్లు తెలిపారు. మృతుడు నీలం తెలుపు, ఎరుపు చిన్నగడులు కలిగిన ఫుల్ హ్యాండ్స్ చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్టు, కుడి మో చేయి కింద భాగంలో సోనా అని ఇంగ్లీష్ అక్షర పచ్చబొట్టు, కుడి చేయికి స్టీల్ కడియం ఉందని ఆయన చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మృతుడి వివరాల కోసం నిడదవోలు రైల్వే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

నిత్యావసరాల పంపిణీ

కొవ్వూరు: దొమ్మేరు గ్రామంలో జనసేన ఆధ్వర్యంలో కన్నా ఆశ్రయ్ ఫౌండేషన్ సహకారంతో ఆదివారం 50 మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా పేదలకు సాయం చేయాలనే ఉద్దేశంతో ఈ నిత్యావసరాలు అందించారు. వాటిని ఫౌండేషన్ చైర్మన్ గండి శకుంతల దేవి, జనసేన నాయకులు మారి శెట్టి వెంకటేశ్వరరావు, కాపవరం ఎంపీటీసీ సభ్యులు ఎ.సురేష్, సుంకర సత్తిబాబు పంపిణీ చేశారు.కల్లేపల్లి సత్తిబాబు,గుంటూరు దొరబాబు, గంగుమళ్ల స్వామి, అడ్డాల శ్రీను, ఇంటి మోహన్, కొల్లి స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ కార్మిక చైతన్య యాత్రకు స్వాగతం

కొవ్వూరు: సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన కార్మిక చైతన్య యాత్ర ఆదివారం కొవ్వూరు చేరు కుంది. శ్రీకాకుళంలో ప్రారంభమైన ఈ యాత్రకు కొవ్వూరు బస్టాండ్ సెంటర్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.రాజులవ, కొవ్వూరు సీఐటీయూ ప్రధాన కార్యదర్శి బీరా రవి,అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సీహెచ్ మాణిక్యాంబ, భవన నిర్మాణ కార్మిక సంఘాల జిల్లా గౌరవ సలహాదారుడు మైగాపుల నాగేశ్వరరావు,జిల్లా అధ్యక్షుడు వల్లేపల్లి నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: సీఐటీయూ రాష్ట్ర జీపుజాతా ఆదివారం మండలంలో మోర్తకు వచ్చిన సందర్భంగా మండల అధ్యక్షుడు వీరవల్లి వెంకట సుబ్బారావు, నాయకులు తూరుగోపు వెంకటేశ్వరరావు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ నర్సింగ్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ రంగ కార్మికులకు పెండింగ్ క్లెయిమ్‌లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కార్మికుల నిధులు కార్మికుల సంక్షేమానికే ఖర్చు చేయాలన్నారు. భీమవరంలో జరిగే ర్యాలీ, బహిరంగ సభకు కార్మికులందరూ వచ్చి జయప్రదం చేయాలన్నారు. మోర్తలో భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన పంచాయతీ వారు ఇచ్చిన స్థలాన్ని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూనాయకురాలు బేబి రాణీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌కే మస్తాన్, ఏఐఎఫ్‌టీయూ(న్యూ), నాయకుడు పోలుమాటి పెంటయ్య, ఐఎఫ్‌టీయూ నాయకుడు పి. నాగేశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు.

క్వారీ యజమానులకు నోటీస్

దేవరపల్లి: గౌరీపట్నం పరిసర గ్రామాల్లోని క్వారీల్లో పని చేస్తున్న కార్మికుల వేతన ఒప్పందం కాలపరిమితి ముగిసినందున నూతన వేతన ఒప్పందం చేయాలని కార్మిక సంఘాల నాయకులు యజమానులకు పలు డిమాండ్లతో కూడిన నోటీస్‌ను అందజేశారు. ఆదివారం క్వారీ కార్మికులు సమావేశమై నూతన వేతనాలపై చర్చించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన నోటీస్‌ను యజమానులకు అందజేశారు. మూడేళ్ల కాల పరిమితికి వేతన ఒప్పందం జరుగుతుంది. క్వారీలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య యంత్రాల వల్ల గణనీయంగా తగ్గిందని కార్మికులు తెలిపారు. 12 డిమాండ్లతో కూడిన వేతన ఒప్పందం నోటీసును యజమానుల అసోసియేషన్ నాయకులు ఎం.సూర్యనారాయణరాజు, గౌరిబాబుకు అందజేశారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఉండ్రాజవరం: ఏపీటీఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను తాడిపర్రు ఉన్నత పాఠశాలలో ఆదివారం పాఠశాల హెచ్ఎం కోటిపల్లి సరోజిని ఆవిష్కరించారు. అనంతరం మండల శాఖ ఏపీటీఎఫ్ అధ్యక్షుడు, రాష్ట్ర కౌన్సిలర్ కోట రామప్రసాద్ మండల విద్యాశాఖాధికారి పీవీఎస్ నాగరాజు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పి, ఏపీటీఎఫ్ డైరీ, వాల్ క్యాలెండర్, జీఓ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు సీఆర్ రెడ్డి బీఈడీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ టీవీ భీమేశ్వరరావు, నాయకులు వారణాసి వెంకట సూర్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వోదయ అధ్యక్షురాలి మృతి



చర్ల సుశీల

నిడదవోలు: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు చర్ల గణపతి శాస్త్రి కుమార్తె సర్వోదయ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షురాలు, చర్ల సుశీల వృద్ధాశ్రమ నిర్వాహకురాలు చర్ల విధులకుమారి(83) ఆదివారం గెండె పోటుతో మృతిచెందారు. వివాహం చేసుకోకుండా తన చెల్లెలు చర్ల మృధులకుమారితో కలసి వృద్ధుల సేవలో గడిపారు. చర్ల సుశీల వృద్ధాశ్రమయంలో దాదల సహకారంతో ఎందరో అభాగ్యులు, వృద్ధులకు ఆశ్రయం కల్పించి వారిని కన్న బిడ్డల్లా చూసుకుంటున్నారు. గత 40 ఏళ్లుగా అలుపెరుగని సేవ చేస్తూ వృద్ధులు, దివ్యాంగులు, అనాథులకు ఆశ్రయం కల్పించి మానవతా సేవలు నిర్వహించారు. కొవ్వూరు మండలం మల్లవరంలో గాంధీ ఆశ్రమం, నిడదవోలు పట్టణంలో కస్తూరిబా మహిళా సమాజం , సుశీల వృద్ధాశ్రమం నిర్వహిస్తూ రోడ్లపై నిరాదరణ కోల్పోయిన వారికి ఆహార పొట్లాలు అందిస్తూ అభాగ్యులను నిరంతరం ఆదుకున్నారు. జిల్లా సర్వోదయ మండలి, ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక సంస్థ సభ్యులు, పలువురు గాంధేయ వాదులు, సర్వోదయ కార్యకర్తలు, వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు విధుకమారి మృతిపై సంతాపం తెలియజేస్తూ పార్థివ దేహానికి నివాళులర్పించారు.